www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -251 ఆదివారం14 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# మెరిసిన మెస్సీ..!

## హైదరాబాద్‌లో సాకర్ స్టార్ సందడి

**అభిమానుల ఘనస్వాగతం**

**ఉప్పల్‌లో ఉత్సాహభరితంగా ఎగ్జిబిషన్ మ్యాచ్**

**టూర్‌లో రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ జోష్**





హైదరాబాద్ **డిసెంబరు13 ప్రజావినికిడి,**
ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్, అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ రాకతో హైదరాబాద్ ఊగిపోయింది. ఇన్నేండ్లు టెలివిజన్ తెరపై అభిమాన ఆటగాడి ఫుట్‌బాల్ నైపుణ్యం చూసి మురిసిన హైదరాబాదీలు శనివారం ఉప్పల్ స్టేడియంలో సాకర్ స్టార్ గోల్ మేనియాలో పడిపోయారు. మెస్సి రాకతోఉప్పల్ స్టేడియం భావోద్వేగ ంతో ఉప్పొంగి పోయింది. అర్జెంటీనా యోధుడికి అపూర్వ స్వాగతం పలికింది. క్రికెటర్ల సిక్సర్లు, ఫోర్లతో హొరెత్తే ఉప్పల్ స్టేడియం శనివారం అందుకు భిన్నంగా గోల్స్, పాస్‌లు, డ్రిబ్లింగ్ స్కిల్స్‌తో ఆద్యంతం కన్నులపండుగగా సాగింది. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడి యం ఘటనతో అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు, నిర్వాహకులు ఉప్పల్ స్టేడియం ఈవెంట్‌ను విజయవ ంతంగా నిర్వహించారు. గోట్ టూర్ హైదరాబాద్‌లో లియోనల్ మెస్సీతో పాటు ఇంటర్ మియామి సహచర ఆటగాళ్లు లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ఫుట్‌బాల్ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో.



# నేడు రెండో విడత పంచాయితీ పోరు

**3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక**

**దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ**

**7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**



హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,**తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు

మిగతా 2లో.

# భూములివ్వకుంటే సేకరణే!

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

**అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం**

**ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు**

**సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్**

**ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి**



అమరావతి**డిసెంబరు13 ప్రజావినికిడి,**
రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని,

మిగతా 2లో.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

**ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు**



హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,**
ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు

మిగతా 2లో.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**

**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**

**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**

**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**



2లో.

# చెప్పాడంటే చేస్తాడంతే



## అంధ క్రికెటర్ల వేదనకు చలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**24 గంటల్లో ప్రపంచకప్ విజేతల కుటుంబాలకు గృహోపకరణాలు**

**-జట్టు కెప్టెన్ దీపిక, సభ్యురాలు పాంగి కరుణ కుమారి కుటుంబాలకు టీవీ, ఫ్యాన్, ఇతర గృహోపకరణాలు, నిత్యావసరాలు, నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపించిన ఉప ముఖ్యమంత్రి**

**-అంధ క్రికెటర్ల ఇళ్లలో వస్తు కాంతులు**

**-తంబలహట్టి తండా, వంట్ల మామిడి గ్రామాలకు వెళ్ళి అందించిన జనసేన నాయకులు, యంత్రాంగం**

**నూతన గృహాల నిర్మాణంపై పర్యవేక్షించాలని పేషీకి దిశానిర్దేశం**

**ఇప్పటికే కెప్టెన్ దీపిక స్వగ్రామానికి రూ.6.2 కోట్లతో రెండు రోడ్లు మంజూరు**



2లో.

# నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

## హాజరుకానున్న సీఎం చంద్రబాబు

మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత

అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు



2లో.

# మెరిసిన మెస్సీ..!

(మొదటి పేజి తరువాయి)

**మెస్సీపై రేవంత్ గెలుపు**

ఉప్పల్ స్టేడియంలో జరిగిన గోట్ కప్ పోటీలో లియోనల్ మెస్సి జట్టుపై సీఎం రేవంత్‌రెడ్డి జట్టు ఘన విజయం సాధించింది. మెస్సీ రాకముందే సింగరేణి ఆర్ఆర్, అపర్ణ ఆల్‌స్టార్స్ జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆరంభమైంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్ జట్టు 3-1తో విజయం సాధించింది. ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన మెస్సీ.. ఇరుజట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, సీఎం రేవంత్‌తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఎగ్జిబిషన్ మ్యాచ్ అనంతరం ఏర్పాటు చేసిన పెనాల్టీ షౌటౌట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అలరించాడు. గోల్‌కీపర్ ఎడమ వైపునకు కిక్ చేయాలని సూచించినా%% రేవంత్‌రెడ్డి కుడి కాలు కిక్‌తో కుడి వైపు కార్నర్‌కు బంతిని పంపించి గోల్ కొట్టాడు. రేవంత్ టెక్నిక్‌తో మెస్సీతో పాటు స్వారేజ్, డిపాల్‌ను ఆకట్టుకున్నారు. ఫుట్‌బాల్ లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులతో ఉప్పల్ స్టేడియంలో నాలుగు కోచింగ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారు.
మెస్సీ, రేవంత్‌రెడ్డి స్టేడియంలో పరేడ్ చేస్తూ.. మధ్యలో చిన్నా రులతో కోచింగ్ క్లీనిక్‌ల్లో సాకర్ స్కిల్స్ ప్రదర్శించారు. చిన్నారులతో కలిసి పాస్‌లు, డ్రిబ్లింగ్‌తో సందడి చేశారు. ఆఖర్లో మెస్సీ, రేవంత్, స్వారేజ్, డిపాల్‌లు సైతం ట్రయాం గిల్ పొజిషన్‌లో పాస్‌లు ఆడుతూ అభిమానులను అలరించారు. ఉప్పల్ స్టేడియంలో గోట్ టూర్ ముగింపు సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ మైదానం లోకి వచ్చారు. మెస్సీ, రేవంత్‌తో కలిసి వేదికను పంచుకున్న రాహుల్‌గాంధీ.. సాకర్ స్టార్ తో సరదాగా సంభాషిస్తూ కనిపించారు. అనంతరం సింగరేణి ఆర్ఆర్ జట్టుకు గోట్‌కప్‌ను మెస్సీ ప్రదానం చేయగా, రన్నరప్ ట్రోఫీకి అపర్ణ ఆల్‌స్టార్స్‌కు సీఎం బహూకరించారు.

**తెలంగాణ రైజింగ్‌లో భాగం కండి : సీఎం**

గోట్ టూర్ ముగింపు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ లైన్ సందేశం ఇచ్చారు. 'తెలంగాణ ఈజ్ రైజింగ్. కమ్ జాయిన్ ది రైజ్' అంటూ మెస్సీకి చెప్పారు. లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్ సహాయంతో మాట్లాడిన లియోనల్ మెస్సీ.. 'హైదరాబాద్‌కు రావటం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ అభిమానుల ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు' అని అన్నాడు. అర్జెంటీనా మెమెంటో జెర్సీని నిర్వాహకులకు మెస్సీ బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మెస్సీతో పాటు స్వారేజ్, డిపాల్‌కు జ్ఞాపికలు అందజేశారు. రాత్రి 8.57 గంటలకు ఉప్పల్ స్టేడియం నుంచి మెస్సీ బృందం బయటకు వచ్చింది. ఆ తర్వాత నేరుగా తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. ఈరోజు రాత్రి ఇక్కడే బస చేయనున్న మెస్సీ.. రేపు ఉదయం ముంబయికి బయల్దేరి వెళ్తారు. అక్కడ క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో, వాంఖడె స్టేడియాల్లో జరుగనున్న గోట్ టూర్‌లో పాల్గొంటారు. అంతకుముందు బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు ఉప్పల్ స్టేడియంకు క్యూ కట్టారు. రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె కూడా మెస్సీ ఫుట్‌బాల్ క్రీడను వీక్షించారు.
పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లుచేశారు. కోల్‌కత్తా ఘటనతో తాము మరింత అప్రమత్తం అయ్యామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ చెప్పారు. ఎక్కడికక్కడ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్‌ను, జనసమ్మర్థాన్ని నియంత్రిస్తూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ముగిశాక సీఎం రేవంత్‌రెడ్డి తన మనవడిని గ్రౌండ్‌లోకి తెచ్చి, మెస్సీకి పరిచయం చేశారు. సరదాగా మనవడితో ఫుట్‌బాల్ ఆడారు. కోల్‌కతా నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన మెస్సీ నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్సీని కలిసేందుకు కేవలం 250 మందికి మాత్రమే అనుమతినిచ్చారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అనంతరం ఫొటోసెషన్ సందర్భంగా మెస్సిని మీట్ అయ్యే వారికి క్యూఆర్ కోడ్‌లను కేటాయించారు. మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఆకట్టుకుంది. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ మ్యూజికల్ ఈవెంట్ అభిమానులను అలరించింది. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ తన కొడుకు అయాన్, కుమార్తె అర్హతో స్టేడియంలో సందడి చేశారు. వెయిట్ లిఫ్టర్ ప్రగతి తదితరులు మెస్సిని చూసేందుకు పోటీపడ్డారు.

**మెస్సీకి బ్రహ్మరథం**

కోల్‌కతా నుంచి మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న లియోనల్ మెస్సీకి ఇక్కడ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, ఈవెంట్ నిర్వాహకులు మెస్సీకి వెల్‌కమ్ చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి మెస్సీ సహా లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు ఫలక్‌నుమాలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. మెస్సీ రాకతో ఎయిర్‌పోర్ట్ నుంచి తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు సాకర్ స్టార్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం విశ్రాంతి తీసుకున్న మెస్సీ.. రాత్రి 8.04 గంటలకు ఉప్పల్ స్టేడియంలో అడుగుపెట్టాడు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

తిరువనంతపురం,**డిసెంబరు13 ప్రజావినికిడి,**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు



చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# చెప్పాడంటే చేస్తాడంతే



అమరావతి**డిసెంబరు13 ప్రజావినికిడి,**

ఎవరు సమస్య చెప్పుకున్నా మనసు పెట్టి విని, స్పందించి తక్షణ పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేసే నాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . అది ప్రభుత్వపరంగా చూపే పరిష్కారం అయినా, వ్యక్తిగతంగా ఇచ్చే భరోసా అయినా గంటల వ్యవధిలో పూర్తి చేయాలనుకుంటారు. కష్టం వింటే కరిగిపోతారు. అంధుల క్రికెట్ లో ప్రపంచ విజేతలుగా నిలిచిన మహిళా జట్టు సభ్యులను కలసిన సందర్భంలో వారి కుటుంబాల దైన్య స్థితి విని చలించిపోయారు. మ్యాచ్ ఫీజుతో కుటుంబ సభ్యుల ఆకలి తీరుస్తున్నామన్న జట్టు కెప్టెన్ దీపిక మాటలకు చలించిపోయారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన దీపిక, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కరుణ కుమారి కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.
సత్యసాయి జిల్లా తంబలహట్టి తండాలో దీపిక కుటుంబానికి, అల్లూరి సీతారామరాజు జిల్లా వంట్లమామిడిలో కరుణ కుమారి కుటుంబానికీ టీవీ, టేబుల్ ఫ్యాను, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేటులు, ప్రెషర్ కుక్కర్లు, ఇస్త్రీ పెట్టె, ఎల్.ఇ.డి. బల్బులు, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు, నిత్యావసర సరకులు లాంటివి అందించారు. కెప్టెన్ దీపిక కుటుంబానికి అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ టి.సి. వరుణ్, పొదిలి బాబూరావు, కుమ్మరి నాగేంద్ర,



ఆకుల ఉమేశ్, అంకె ఈశ్వరయ్య, డి.మణిప్రియ, శ్రీమతి శ్రీదేవి, ఆనంద్ తదితర జనసేన నేతలు తంబలహట్టి తండాకు వెళ్లి పవన్ కళ్యాణ్ పంపిన వస్తు సామాగ్రిని అందజేశారు. పాడేరు ఘాట్ రోడ్డులోని వంట్లమామిడి గిరిజన గ్రామంలో నివసిస్తున్న కరుణకుమారి కుటుంబానికి రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరు గంగులయ్య, విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్, జనసేన నేతలు పి.శివ ప్రసాద్, కె.రామారావు, ఎన్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు.

## మధ్యాహ్నం మాటిచ్చారు.. సాయంత్రానికి రోడ్లు మంజూరు చేశారు..

శుక్రవారం మధ్యాహ్నం జట్టు పవన్ కళ్యాణ్ గారిని కలిసిన సందర్భంలో దీపిక మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం పరిధిలోని తమ ఊరికి వెళ్లే రెండు రహదారులు ప్రయాణానికి యోగ్యంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం ఆమె మాటలు విన్న పవన్ కళ్యాణ్ ఆ రెండు రహదారులు మంజూరు చేయాలని సత్యసాయి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో కదిలిన అధికారులు హేమవతి పంచాయతీ పరిధిలో ఉన్న తంబలహట్టి తండా రోడ్లను పరిశీలించారు. హేమవతికి వెళ్లే రహదారికి రూ. 3.2 కోట్లు, గున్నేహళ్లికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు అవసరం అని అంచనాలు రూపొందించారు. ఈ రెండింటికీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా కలెక్టర్ పాలనాపరమైన అనుమతులు ఇచ్చారు.

## 24 గంటల్లో నూతన గృహోపకరణాలు, నిత్యావసరాలు ఏర్పాటు

దీపిక, కరుణ కుమారి వేదనకు చలించిపోయి వారి కుటుంబాలకు గృహోపకరణాలు, నిత్యావసరాలను తక్షణమే సమకూర్చాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు వాటిని కొనుగోలు చేసి ఆయా కుటుంబాలకు పంపించారు. ఇద్దరు తెలుగు క్రికెటర్లకు క్రీడాకారుల కోటా కింద నూతన గృహాలు నిర్మించి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నూతన గృహాల నిర్మాణం పూర్తయిన తర్వాత వాటికి తగిన విధంగా డైనింగ్ టేబుల్స్, మంచాలు లాంటి మరికొన్ని గృహోపకరణాలు సమకూర్చాలని నిర్ణయించారు.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

(మొదటి పేజి తరువాయి)

అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# భూములివ్వకుంటే సేకరణే!

(మొదటి పేజి తరువాయి)

ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర్ణయిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

## మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి**డిసెంబరు13 ప్రజావినికిడి,**

రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

(మొదటి పేజి తరువాయి)

తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.
తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్టిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్యాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

## దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక



**న్యూఢిల్లీ,డిసెంబరు13 ప్రజావినికిడి,**

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాందీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# చౌదర్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా..

## చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్..





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 13:**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని చౌదర్ గూడ నూతన ఉప సర్పంచ్ సంతాపురి ప్రేమ్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ,చౌదర్ గూడ గ్రామ పంచాయతీని శంషాబాద్ మండలం లోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ముందుగా చౌదర్ గూడ 1వ వార్డు ప్రజలు నన్ను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి తనను గెలిపించిన వార్డు ప్రజలకు,ఉప సర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు మెంబర్లకు,ఎన్నికల్లో తనకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తనకు సహకరించిన ప్రజలతో పాటు గ్రామస్తులందరినీ సమాన దృష్టితో చూసి అన్ని బస్తీల్లో అభివృద్ధి పనులను చేస్తానాని అయన అన్నారు. ఎన్నికలు అయిపోయాయి ఫలితాలు వచ్చాయి ఇక గ్రామంలో రాజకీయాలు వీడి అందరూ అభివృద్ధి వైపే సాగాలని కోరారు. గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా ప్రధాన ఎజెండాగా తీసుకొని,దృఢ సంకల్పంతో ప్రజల సమస్యలే నా కుటుంబ సమస్యగా, భావిస్తానని,గ్రామ అభివృద్ధికి ప్రధాన సమస్యలైన విద్యుత్, వీధి లైట్ల ఏర్పాటు,సీసీ రోడ్ల నిర్మాణం,పారిశుధ్య పనులు పరిస్కారం చేస్తానని నూతన ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రభాకర్,మహేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ వార్డు మెంబర్ గా

## కేశపేట చంద్రకాంత్ యాదవ్ గెలుపు





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 13:**మండల పరిధిలోని పెద్దషాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో 5వ వార్డు లో కేశపేట చంద్రకాంత్ యాదవ్ 113 రాగ తమ సమీప అభ్యర్థిలకు గజ్జెల మహేందర్ 57 ఓట్లు, గుర్రంపల్లి రాఘవేందర్ 56 వచ్చాయి. కేశపేట చంద్రకాంత్ యాదవ్ 57 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ యాదవ్ మాట్లాడుతూ,తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు,ఈ ఎన్నికల్లో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమ పథకం వచ్చినా గ్రామంలో అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలు నన్ను నమ్మి ఓటు వేసి వార్డు మెంబర్ గా గెలిపించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానన్నారు.

# వసూళ్లు మానుకోండి

## ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు -హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం

హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు.



సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

.........

# ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థులు



**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 13:**

మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు ఈనెల 17,న జరగనున్న నేపథ్యంలో పంచాయతీ పల్లెల్లో పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర సర్పంచులు ప్రసారంలో దూసుకుపోతున్నారు. మండలం లోని పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీ లో త్రీముఖ పోటి జరగనుంది సర్పంచ్ పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటి పడటంతో ఎన్నికల ప్రసారం జోరుగా జరుగుతుంది.ఈ సందర్బంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అయిన బీరబోయిన పార్వతి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ప్రజలు నన్ను గెలిస్తే అభివృద్ధి లో తమవంతు కృషి చేస్తాను అని గ్రామ పంచాయతీ ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిస్కారం చేస్తాను అని డ్రైనేజీ సమస్య లేకుండా చెస్తాను అని తెలియజేసారు.



స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బీరబోయిన పార్వతి

# వేర్వ్వరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

### 66 మంది విద్యార్థులకు అస్వస్థత

### వివిధ ఆస్పత్రుల్లో చికిత్స


హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,:** హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం




తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

------------

# సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన



**ఖమ్మం,డిసెంబరు13 ప్రజావినికిడి, :** తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీరి?ంచుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.

# హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

### ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

### ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,**డిసెంబరు13 ప్రజావినికిడి,**

ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ



అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# చాంద్రాయణగుట్టలో దారుణం

## బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య

హైదరాబాద్**డిసెంబరు13 ప్రజావినికిడి, :**హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

# భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

## భూపాలపల్లిలో దారుణ ఘటన

జయశంకర్ భూపాలపల్లి,**డిసెంబరు13 ప్రజావినికిడి,**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

.........

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

## పోలీసుల మార్గదర్శకాలు జారీ



హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,** న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాల్కు ÷ర్వర్ఫ్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

# వేములవాడలో నకిలీ నోటు కలకలం

## మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు

రాజన్నసిరిసిల్ల,**డిసెంబరు13 ప్రజావినికిడి,** వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శు క్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్టు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

------

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

## ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు

హైదరాబాద్**డిసెంబరు13 ప్రజావినికిడి,**: హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

---------

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

### కలుషితాహారం కేసులు కనిపించడం లేదా

### మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం



హైదరాబాద్,**డిసెంబరు13 ప్రజావినికిడి,** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ప్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి
దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు.
విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా
వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# ఈవెంట్ మేనేజేర్‌లా రేవంత్ వ్యవహారం

### సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?

### కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

### బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం



హనుమకొండ,**డిసెంబరు13 ప్రజావినికిడి,** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

------

# అభివృద్ధి పేరుతో అసమానతలు పెంచుతున్నారు

### యూపీలో 3 కోట్ల ఓట్ల తొలగింపునకు కుట్ర

### అది ఎస్ఐఆర్ కాదు..ఎన్ఆర్సీ

### కేంద్రంపై యూపీ మాజీ సీఎం అఖిలేశ్‌యాదవ్ ఫైర్

### ఇండియా కూటమిలోనే కొనసాగుతామని స్పష్టీకరణ

హైదరాబాద్**డిసెంబరు13 ప్రజావినికిడి,**
కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దేశంలో ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక అసమానతలను పెంచుతున్నదని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేశ్‌యాదవ్
విమర్శించారు. శనివారంనాడిక్కడి తాజ్ కృష్ణ హెూటల్‌లో విజన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలోనూ మాట్లాడారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు అందరికీ సమాన లబ్ది చేకూరినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్లేషించారు. కానీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో సంపద కొందరికే పరిమితమవుతున్నదనీ, పదుల సంఖ్యలో అపర కుబేరులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రభుత్వాలు సంపదను అన్ని వర్గాలకూ సమానంగా పంచాలనీ, కేంద్రం ఆ పని చేయట్లేదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి, సమగ్ర అభివృద్ధిని సాధించి, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేలా సంపదను పంపిణీ చేయడమే సమాజ్‌వాదీ పార్టీ విధాన లక్ష్యమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు, సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పనిచేస్తామన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 25 కోట్ల జనాభా ఉందని అక్కడి బీజేపీ ప్రభుత్వం చెబుతుననదనీ, ఎస్ఐఆర్ ద్వారా సుమారు 3 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు.



ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలవడానికే బీజేపీ ఎస్ఐఆర్ చేపడుతోందని ఆరోపించారు. ఇది ఎస్ఐఆర్ కాదని, ఇది జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ అని విమర్శించారు. ఎన్ఆర్సీని నేరుగా చేపట్టలేక ప్రభుత్వం ఎస్ఐఆర్‌ను వాడుకుంటున్నదనీ, ఎన్ఆర్సీకి ఎన్ని పత్రాలు అడుగుతారో ఎస్ఐఆర్‌కి కూడా అవే పత్రాలు అడుగుతున్నారని చెప్పారు. బూత్ స్థాయి అధికారులకు కూడా శిక్షణ ఇవ్వలేదని, దీంతో క్షేత్ర స్థాయిలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఓటుహక్కు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అనీ, ఓట్లను తొలగించడం వారిపని కాదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఇండియా కూటమిలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా భవిష్యత్ ఎన్నికల్లో బీజేపీ గెలవడానికే ఎస్ఐఆర్ చేపట్టారని విమర్శించారు.
ఉత్తరప్రదేశ్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని బీజేపీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కృత్రిమ మేథ గురించి మాట్లాడుతూ రైతులు, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణీకరణ, పట్టణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ఆరోగ్యం తదితర రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. యూపీలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయనీ, వాటిని ఏఐ టెక్నాలజీ ద్వారా కట్టడి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్‌తో తనకు పాత స్నేహం ఉన్నదనీ, అందుకే ఆపార్టీ నేతల్ని కలిశానని చెప్పారు. బీహార్‌లో ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా జరగలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**అఖిలేశ్‌తో బీసీ సంఘాల భేటీ**

దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలనీ బీసీ సంఘాల జేఏసీ చైర్మెన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ చేసిన చట్టాన్ని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించేలా సమాజ్‌వాదీపార్టీ తరఫున పోరాడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అఖిలేశ్‌యాదవ్‌ను శనివారంనాడిక్కడి తాజ్ కృష్ణ హెూటల్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు.

# భార్యను చంపి భర్త ఆత్మహత్య

## - సీతారాంపురం గ్రామంలో విషాదఛాయలు







**గణపురం/డిసెంబరు13 ప్రజావినికిడి,**
గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి , తండ్రి: జగన్నాథం, వయస్సు: 55 సంవత్సరములు, కులము: విశ్వబ్రాహ్మణ,అనే వ్యక్తి మైలారం గ్రామానికి చెందిన సెగ్గోజుఏబాలాజీ సంధ్య, భర్త: రామాచారి, వయసు: 48 సంవత్సరములు, కులము: విశ్వబ్రాహ్మణ,ను సుమారు 20 సంవత్సరాల క్రితం మూడవ వివాహం చేసుకోవడం జరిగినది. వీరికి ఒక కూతురు వైష?వి (19) సంతానం సుమారు రెండు నెలల క్రితం వీరి యొక్క కూతురు గణపురం మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తిని కులాంతర వివాహం చేసుకోవడం జరిగినది ఇట్టి విషయంలో ఇద్దరు భార్యాభర్తలకు తరచూ నువ్వు సపోర్ట్ చేయడం వల్లనే వారి కూతురు కులాంతర వివాహం చేసుకున్నదని రామాచారి తన భార్యను తరచు అనుమానిస్తూ గొడవపడేవాడు అదేవిధంగా ఈరోజు ఉదయం అందాజ రెండు గంటల సమయంలో తన భార్య తనను మానసికంగా బాగా వేధిస్తుందని అదేవిధంగా ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున మనస్థాపన చెంది భార్య మీద కోపం పెంచుకొని ముందుగా తన భార్యను ఆమె నిద్రిస్తున్న సమయంలో ఒక తాడుతో ఉరివేసి చంపడం జరిగినది ఇట్టి విషయమును ఒక వీడియోలో రికార్డు చేసి తన వాట్సఅప్ స్టేటస్ పెట్టుకోవడం జరిగినది అని దీనిని చూసిన సంధ్య కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మరియు మ ృతురాలి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా సంధ్య మరియు రామాచారి అక్కడే మరణించి ఉన్నట్లు గుర్తించడం జరిగినది అని మ ృతురాలు తల్లి సెగ్గోజు భాగ్యలక్ష్మి ,భర్త : నందయ్య, (late), వయస్సు: 65 సంవత్సరములు, కులం: విశ్వబ్రాహ్మణ, గ్రామం: మైలారం, మండలం: గణపురం గారి ఫిర్యాదు మేరకు తన భార్య సంధ్యాను హత్య చేసిన రామాచారి పైన మర్డర్ కేసు నమోదు చేసి తను సూసైడ్ చేసుకున్నట్లుగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది అని గణపురం ఎస్సై ఆర్ అశోక్ తెలిపారు.

# తెట్టేకుంట తండ సర్పంచ్ ను అభినందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/డిసెంబరు13 ప్రజావినికిడి,**ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని తెట్టే కుంట తండ గ్రామంలో ఇస్లావత్ సంతోష్ బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందారు.ఈ సందర్భేగా ఆయనను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సన్నూరు గ్రామ సర్పంచ్ గా చిన్నపాక రజితరాంబాబు



**రాయపర్తి/డిసెంబరు13 ప్రజావినికిడి,**మండలంలోని సన్నూరు గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిన్నపాక రజితరాంబాబు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నపాక యాకమ్మ ఎల్లయ్య పై 143 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భేగా సర్పంచ్ చిన్నపాక రజితరాంబాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అత్యధిక మెజార్టీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ







**చిట్యాల/డిసెంబరు13 ప్రజావినికిడి,:**గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాంమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో
14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల మండలాల్లో 82728 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వ ృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల
ద ృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి
2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. విధులు నిర్వహించు సిబ్బంది
పోలింగ్ అధికారుల సంఖ్య: 833, అదనపు (రిజర్వ్) సిబ్బంది: 924
మొత్తం పోలింగ్ సిబ్బంది: 175,అలాగే పర్యవేక్షణ కోసం నలుగురు జిల్లా స్థాయి అధికారులు,13 మంది జోనల్ అధికారులు, 17 మంది రూట్ అధికారులు, 26 మంది మైక్రో అబ్జర్వర్లు, 33 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 769 బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం గ్రామ సర్పంచ్ గా కనుకుంట్ల మంజులఅశోక్



**రాయపర్తి/డిసెంబరు13 ప్రజావినికిడి,:**ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని కొండాపురం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కనుకుంట్ల మంజులఅశోక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిర్ర దేవేంద్ర పై పోటీలో పాల్గొనగా కాంగ్రెస్ అభ్యర్థికి 625,బిఆర్ఎస్ అభ్యర్థికి 472 ఓట్లు పోలయ్యాయి.బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి కనుకుంట్ల మంజుల 153 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భేగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించి కొండాపురం గ్రామ ప్రజలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా




**స్టేషన్ ఘన్ పూర్/ డిసెంబరు13 ప్రజావినికిడి,** ప్రజలందరి సహకారంతో గ్రామ అభివ ృద్ధికి అన్ని విధాల క ృషి చేస్తామని గ్రామ సర్పంచ్ మంతెన హరిత ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గాదె శాంత అన్నారు. మండ లంలోని తానేదార్ పల్లి గ్రామం మహిళా సాధికారతకు నిలువుటద్దంగా నిలిచింది. సర్పంచ్ గా ,ఉపసర్పంచ్ గా ఇద్దరు మహిళలు ఎన్నిక కావడం విశేషం. సర్పంచ్ గా మంతెన హరిత ఇంద్రా రెడ్డి గెలుపొందగా, ఉప సర్పంచ్ గా 6 వ వార్డు సభ్యురాలుగా విజయంసాధిం చిన గాదె శాంత భాస్కర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు,ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించిన వార్డు సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని గ్రామాభి వ ృద్ధికి క ృషి చేస్తామని పేర్కొన్నారు.

# పాముల కాశమ్మ కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించండి.



**తల్లాడ/డిసెంబరు13 ప్రజావినికిడి,**
తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పర్యటించి అంజనాపురం గ్రామ ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో అనేక కార్యక్రమాలు అభివ ృద్ధి పనులు చేపట్టిందని రాబోయే మూడు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వల్ల బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు చాలా సంతోషంగా ఉంటున్నారని చెప్పడం జరిగింది. ఇంతటి మహోన్నత కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని అంజనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాముల కాశమ్మ కత్తెర గుర్తుకి ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని ప్రభాకర్ రావు , జక్కంపూడి కిషోర్, అంజనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# సత్తుపల్లి మండలం ఎన్నికల బరిలో 52 మంది సర్పంచ్ అభ్యర్థులు




**సత్తుపల్లి/డిసెంబరు13 ప్రజావినికిడి,**
మూడో విడత సత్తుపల్లి మండలం లో జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల లో 21 గ్రామ పంచాయితీ లలో ముగ్గురు సర్పంచ్,40 వార్డు సభ్యులు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 18 గ్రామ పంచాయితీలలో సర్పంచ్ స్థానాలకు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.అలాగే 168 వార్డు స్థానాలకు 402 మంది అభ్యర్థులు ఎన్నికల బరి లో నిలిచారు. ఈ నెల 17 న సత్తుపల్లి మండలం లో జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల కు అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. ప్రతి ఒక్కరూ రకరకాల హామీలతో, ఒక్కో పార్టీ ఒక్కో మేనిఫెస్టో తో ఓటర్లను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నంలో ఉన్నారు. పల్లెలలో పండుగ వాతావరణం తలపిస్తుంది. దూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లను ముందుగా సొంత గ్రామాలకు రప్పించేలా అభ్యర్థులు నానా తిప్పలు, పాట్లు పడుతున్నారు. ఇదే అదనుగా భావించిన కొంతమంది సమయసూర్తే గా వ్యవహరిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. అదేవిధంగా బి ఎల్ ఓ లు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

## పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పలేదు.

అమరావతి**డిసెంబరు13 ప్రజావినికిడి,**
పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్రా-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని





కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

### లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత -తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి

నల్లగొండ,**డిసెంబరు13 ప్రజావినికిడి,**తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి
మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు




వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఏకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

# వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్

### విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట -9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు

### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి

విశాఖపట్టణం,**డిసెంబరు13 ప్రజావినికిడి,**
విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‌'ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం




చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

--------

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

### భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం

వాషింగ్టన్**డిసెంబరు13 ప్రజావినికిడి,**: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు.సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారిఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

### ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం**డిసెంబరు13 ప్రజావినికిడి,** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# చంద్రబాబు తదితరులకు భారీ ఊరట

### ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు

అమరావతి,**డిసెంబరు13 ప్రజావినికిడి,** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

● వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం



**కోల్‌కతా,డిసెంబర్13:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామి జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

# లియోనల్ మెస్సీకి క్షమాపణలు చెప్పిన మమతా బెనర్జీ..



లియోనల్ మెస్సీ భారత్ కు వచ్చాడు. ఆయన తొలుత కోల్ కతాకు ఈరోజు తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. మరోవైపు మెస్సీని చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. మెస్సీతో కోల్ కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. దీని కోసం ఎంట్రీ ఫీజులుగా వేలాది రూపాయలు దండుకున్నారు. కనీసం తమ అభిమాన ఫుట్ బాల్ దిగ్గజంను దగ్గర నుంచి చూడొచ్చని చాలా మంది వేలాది రూపాయలు ఉన్న ఎంట్రీపాస్ లను కూడా తీసుకుని స్టేడియంకు వెళ్లారు. అయితే.. మెస్సీచుట్టు రాజకీయ నాయకులు, వీఐపీలు మాత్రమే ఆయన్ను చుట్టుముట్టారు. దీంతో సాల్ట్ లేక్ స్టేడియంలో తీవ్ర గందర గోళం ఏర్పడింది. మొత్తంగా ఆయన పదినిముషాలకే ఆయన వెనుతిరి గారు. ఇక అభిమానులు ఆవేశంలో ఊగిపోయారు. కోల్ కతా స్టేడియంలో కనీసం పది నిముషాలు లేరని, వేలాది రూపాయల ఎంట్రీ పాస్ లు తాము తీసుకున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ బాటిళ్లను, కుర్చీలను విసిరికొట్టారు. స్టేడియంలో రచ్చ రచ్చ చేశారు. దీనిపై వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రియాక్ట్ అయ్యారు. లియోనల్ మెస్సీకి, క్రీడాభిమానులకు సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు తెలియజేశారు. మెస్సీ పర్యటన సందరరేగా సాల్ట్‌లేక్ స్టేడియంలో తలెత్తిన నిర్వహణ లోపాన్ని చూసి దిగ్భ్రాంతికి లొనైనట్లు చెప్పారు. మెస్సీ కార్యక్రమంలో పాల్గొనడానికి తొలుత ..స్టేడియానికి బయలుదేరానని అయితే, అక్కడి పరిస్థితిని చూసి తాను వెనుదిరిగానని మమతా చెప్పారు. ఈ ఘటనపై జస్టిస్ అషిమ్ కుమార్ అధ్యక్షతన విచారణ కమిటీని దర్యాప్తుకు ఆదేశిస్తామన్నారు.ఇప్పటికే ఈ ఘటనలో కోల్ కతా లియోనెల్ మెస్సీ ఇండియా టూర్ నిర్వాహకుడు సతాద్రు దత్తాను కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. ఈవెంట్ కు సంబంధించి అభిమానుల నుంచి తీసుకున్న డబ్బుల్ని తిరిగి చెల్లించేలా ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు సతాద్రు కూడా తాను తిరిగి ఫ్యాన్స్ కు టికెట్ డబ్బులు రిటర్న్ చేస్తానని లిఖిత పూర్వకంగా పోలీసులకు లేఖను రాసిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తంగా లియోనల్ మెస్సీ కోల్ కతా పర్యటన మాత్రం ఒకింత హైటెన్షన్ వాతావరణం ఏర్పడేలా చేసింది.




# గూగుల్ ట్రెండ్స్‌లో టాప్ లేపిన సూర్యవంశీ

2025లో క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోతోంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో మొదలైన వైభవ్ జోరు ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 ఆసియా కప్‌లోనూ కొనసాగుతోంది. ఈ ఏడాదిలో వైభవ్ ఆయా టోర్నీల్లో కలిపి ఇప్పటిదాకా నాలుగు సెంచరీలు బాది ఔరా అనిపించాడు. ఈ క్రమంలో మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది గూగుల్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన వ్యక్తుల పేర్లలో వైభవ్ సూర్యవంశీ టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. గత ఏడేనిమిది నెలలుగా క్రికెట్‌లో రాణిస్తుండడంతో ఈ యువ సంచలనం పేరు మార్మోగిపోతోంది. ఈ క్రమంలో గూగుల్‌లో అతడి గురించి సెర్చ్ చేసేవారి సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. దీంతో 2025 గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో భారత్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. కాగా, ఈ జాబితాలో ప్రియాంశ్ ఆర్య రెండో ప్లేస్‌లో ఉండగా, టీమ్‌ఇండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల ముగిసిన మహిళల వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్‌లో అదుతే శతకంతో భారత్‌ను గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ పేరు ఐదో ప్లేస్‌లో ఉంది. అయితే స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే వైభవ్ గురించే ఎక్కువ మంది శోధించడం ఇక్కడ మరో విశేషం. ఈ ఇద్దరు లెజెండ్స్ టాప్ 10లో కూడా లేరు. ప్రస్తుతం వైభవ్ అండర్ 19 ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. శుక్రవారం భారత్- యూఏఈ మ్యాచ్‌లో వైభవ్ 171 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం గూగుల్ ట్రెండ్స్ గురించి అతడు స్పందించాడు. ఇలాంటి వాటిపై తాను పెద్దగా దృష్టి పెట్టనని అన్నాడు. "ఇలాంటి వాటిపై నేను దృష్టి పెట్టను. నా ఆటపైనే దృష్టి పెడతాను. దీని గురించి నేను విన్నాను. ఇవి బాగానే అనిపిస్తాయి. కానీ ఎక్కువగా వీటి గురించి ఆలోచించను. త్వరగా మూవ్ ఆన్ అయిపోతాను" అని మ్యాచ్ తర్వాత జరిగిన వైభవ్ అన్నాడు.కాగా, ఆసియా కప్ అండర్ 19లో యూఏఈపై తాజా మ్యాచ్‌లో చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు.

# నేడు సౌతాఫ్రికాతో మూడో టీ20

● ధర్మశాల వేదికగా టఫ్ ఫైట్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి.పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది.కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు.మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు.

# చిన్నస్వామి స్టేడియానికి గ్రీన్ సిగ్నల్




కరాటక రాజధాని బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత జూన్‌లో భద్రతాపరమైన లోపాల కారణంగా 11 మంది ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర సంఘటన తర్వాత, ఈ స్టేడియంలో పెద్ద మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడంపై నిషేధం విధించారు. దీని ఫలితంగా మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ కూడా బెంగళూరు నుంచి వేరొక చోటికి మార్చబడింది. ఇది స్థానిక క్రికెట్ అభిమానులను నిరాశపరిచింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు ఊరట లభించింది. కరాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేష్ ప్రసాద్, చిన్నస్వామి స్టేడియానికి తిరిగి మ్యాచ్‌లను తీసుకువస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రభుత్వం క్రికెట్‌ను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని భరోసా ఇవ్వడం ఈ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చింది. గురువారం రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని డీకే శివకుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్టేడియంలో భవిష్యత్తులో మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలపై విస్త ృతంగా చర్చించనున్నారు. ఈ విషయాలపై ఇప్పటికే వెంకటేష్ ప్రసాద్‌కు సమాచారం అందించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లను పూర్తిగా నిలిపివేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. "ఎం. చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లను నిలిపివేసే ఉద్దేశం మాకు లేదు, అయితే భద్రతా చర్యలపై మేము ద ృష్టి సారించాలి. మైఖేల్ డి. కున్హా కమిటీ సూచనలను కూడా దశలవారీగా అమలు చేయాలి" అని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఈ విషయంలో వెంకటేష్ ప్రసాద్ కూడా తమతో ఏకీభవించారని ఆయన తెలిపారు. "మా ప్రభుత్వం రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలగకుండా క్రికెట్, దాని అభిమానుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంది" అని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన మరింత వివరిస్తూ.. "%ఖూజాూ% నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, వారి బ ృందం ఈ రోజు మమ్మల్ని కలిశారు, ప్రభుత్వ సహకారాన్ని కోరారు. ఐపీఎల్ మ్యాచ్‌లతో సహా ఎటువంటి మ్యాచ్‌లను బెంగళూరు నుండి వెళ్లనివ్వం. దీనిపై మనం కలిసికట్టుగా పనిచేయాలి. నూతన స్టేడియాల నిర్మాణానికి కూడా మా ప్రభుత్వం ముందుకొచ్చింది. జవగల్ శ్రీనాథ్, అనిల్ కుంబ్లే మద్దతు ఉన్న వెంకటేష్ ప్రసాద్, అతని బ ృందానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. వెంకటేష్ ప్రసాద్ ఇటీవల కరాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో సమావేశమయ్యారు. స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలపై జరిగిన ఈ చర్చలు అత్యంత సానుకూలంగా జరిగాయని వెంకటేష్ ప్రసాద్ అభివరించారు. స్టేడియానికి తిరిగి క్రికెట్ ఉత్సాహాన్ని తీసుకురావాలనేది ప్రభుత్వ ఆశయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడానికి, ప్రేక్షకుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. ఈ చర్యల ద్వారా చిన్నస్వామి స్టేడియం మళ్లీ పెద్దస్థాయి క్రికెట్ కార్యక్రమాలకు సురక్షితమైన, అనుకూలమైన వేదికగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు క్రికెట్ ప్రేమికులకు నిజంగా ఒక పెద్ద ఊరటనిచ్చాయి.

# చిరు సినిమాలో వెంకీ మామ.. బర్త్‌డే రోజున స్టైలిష్ లుక్ విడుదల

ఇవాళ విక్టరీ వెంకటేశ్ పుట్టినరోజు అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం నుంచి వెంకటేశ్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు.

విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేశ్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. హెలికాప్టర్ నుంచి దిగి, గన్‌మన్ల పహారా మధ్య నడిచివస్తున్న ఆయన లుక్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో వెంకీ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, అదే సమయంలో ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడం ఖాయమని ఈ పోస్టర్ హింట్ ఇస్తోంది.

ఈ చిత్రంలో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు, వారిద్దరిపై చిత్రీకరించే పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్ వంటి నటులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, విష్ణు? ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే




# బాలయ్య కెరీర్‌లోనే ఆల్ టైమ్ రికార్డ్..

## 'అఖండ 2' ఫస్ట్ డే కలెక్షన్స్‌ను అధికారికంగా ప్రకటించిన మేకర్స్

నటసింహం నందమూరి బాలయ్య మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల నడుమ నిన్న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రూ. 59.5 కోట్లు గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది.

ఈ భారీ వసూళ్లతో తన కెరీర్‌లోనే అత్యధిక ఫస్ట్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'అఖండ 2' నిలిచింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం వసూలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారికంగా ప్రకటించింది. 2021లో విడుదలై సంచలనం సృష్టించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది. బాలయ్య నటనకు, బోయపాటి టేకింగ్‌కు మంచి స్పందన ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో బాలయ్య పవర్‌ఫుల్ నటన, బోయపాటి శ్రీను టేకింగ్‌కు అభిమానుల నుంచి అదుతేమైన స్పందన వస్తోంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమా కావడంతో విడుదల ముందు నుంచే దీనిపై భారీ అంచనాలు నెలకొనడం, అవి ఇప్పుడు నిజం కావడం విశేషం.




# వచ్చేసింది 'ఉస్తాద్..' ఫస్ట్ సింగిల్.

## .. 'దేఖ్ లేంగే సాలా' అంటున్న పవన్ కల్యాణ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తొలి పాట విడుదలైంది. 'దేఖ్ లేంగే సాలా' అంటూ సాగే ఈ పవర్‌ఫుల్ పాట లిరికల్ వీడియోను చిత్రబృందం శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఈ పాట విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ స్వరపరిచిన ఈ పాటకు ప్రముఖ గేయరచయిత భాస్కరభట్ల సాహిత్యం అందించారు. బాలీవుడ్ గాయకుడు విశాల్ దద్లానీ, హరిప్రియ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. శ్రోతల్లో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి నింపేలా ఈ పాటను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది.

ఈ పాట విడుదలకు ముందు చిత్రబృందం ఒక వినూత్న ప్రచారానికి తెరలేపింది. తెలుగు సినిమాలో తొలిసారిగా లక్ష మంది అభిమానులతో పాట లిరిక్ షీట్‌ను విడుదల చేయించింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌లో అభిమానులు పాల్గొని, ఈ లిరిక్ షీట్‌ను ఆవిష్కరించారు. అనుకున్న సమయం కంటే వేగంగా లక్ష ఎంట్రీలు రావడంతో మేకర్స్ సంతోషం వ్యక్తం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. అయనాంకా బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఉజ్వల్ కులకర్ణి? ఎడిటింగ్ బాధ్యతలు చూస్తున్నారు. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..




తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్ధు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి.



# ప్రియాంక కిల్లర్ ఫోజులు

ప్రియాంక మోహనన్ పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిగా కొనసాగుతోంది ఈ ప్రతిభావని. కన్నడ సినిమా ఒంధ్ కథే హెళ్ల2019)తో సినీరంగంలోకి అడుగు పెట్టింది. తెలుగులో నాని గ్యాంగ్ లీడర్‌చిత్రం అదే ఏడాది విడుదలైంది. నేచురల్ స్టార్ సరసన ప్రియాంక నటనకు మంచి పేరొచ్చింది. ఆ తర్వాత ఈ యంగ్ ట్యాలెంటెడ్ బ్యూటీ సినీప్రయాణం అభిమానులకు సుపరిచితమే. దక్షిణాది మూడు ప్రధాన భాషల్లో అగ్ర హీరోల సరసన ఈ బ్యూటీ నటిస్తోంది. తమిళనాట శివ కార్తికేయన్ సరసన డాక్టర్, డాన్ లాంటి భారీ సినిమాల్లో నటించింది. సూర్య హీరోగా పాండిరాజ్ దర్శకత్వంలోని భారీ చిత్రంలోను అవకాశం అందుకుంది. ఇటీవల పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఓజీలోను నటించింది. ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో కన్మణి అనే పాత్రలో ప్రియాంక నటనకు మంచి గుర్తింపు దక్కింది. ప్రియాంక లుక్ వైజ్ పూర్తిగా ట్రెడిషనల్. అసాధారణమైన ఎక్స్ పోజింగ్, గ్లామర్ ఎలివేషన్ కోసం అంతగా తపించదు ఈ బ్యూటీ. అనవసరమైన ఎలివేషన్ల కంటే నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇతర కథనాయికలలో లేని ఈ స్పెషల్ క్వాలిటీ ఇలాంటి రఫ్ కాంపిటీషన్ లోను అవకాశాలు కల్పిస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవల ప్రియాంక మోహనన్ సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. తాజాగా ఈ బ్యూటీ తనలోని గ్లామర్ సైడ్ ని పరిచయం చేయాలని భావించినా, దానిని కూడా హద్దుమీర కుండా డీసెంట్ గా ప్రెజెంట్ చేసిన తీరు ఆకట్టుకుంది. బాటమ్‌లో పసుపు రంగు లాంగ్ ఫ్రాక్ ధరించిన ప్రియాంక దానికి కాంబినేషన్ గా మెడలో బంగారు ఆభరణాన్ని ఎంపిక చేసుకుంది. టాప్ లో కేవలం బ్లాక్ ఇన్నర్ ని ధరించి ఆపై బ్లాక్ కలర్ సూట్ ని ధరించి ఫోజులిచ్చింది. ప్రియాంక స్టైలింగ్, ఫ్యాషన్ ఎంపిక నిజంగా ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇది వెరీ రేర్ కాంబినేషన్ అంటూ ఫ్యాషన్ ప్రియులు కితాబిచ్చేస్తున్నారు. ఈ ఫోటోషూట్ లో ప్రత్యేకించి ప్రియాంక స్ట్రైకింగ్ ఎక్స్ ప్రెషన్స్ హృదయాలను గెలుచుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613